ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్త విభాగం

ప్రాంతీయ వార్తలు

తేదీ: 26-10.2025 సమయం : 18.10 గంటలు

ముఖ్యాంశాలు

1. దేశాన్ని ఏకీకృతం చేయడంలో, దేశ సమగ్రత కాపాడడంలో సర్దార్ వల్లభాయ్ పటేల్ చేసిన కృషి నిరుపమానమైనదని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఆకాశవాణిలో ఈ రోజు ప్రసారమైన మన్ కీ బాత్ లో అన్నారు.
2. దేశ ఆర్థిక పరిపుష్టి కోసం ప్రజలందరూ, ఉద్యమ స్ఫూర్తితో స్వదేశంలో తయారైన వస్తువులను వినియోగించాలని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పిలుపునిచ్చారు.
3. రాష్ట్రంలో త్వరలో 14 వేల అంగన్వాడీ టీచర్లు, హెల్పర్ల పోస్టులను భర్తీ చేయనున్నట్లు మంత్రి ధనసరి అనసూయ సీతక్క తెలిపారు.
4. మొంథా తుఫాను ప్రభావం వల్ల రాష్ట్రవ్యాప్తంగా రాగల 48 గంటల్లో పలు జిల్లాల్లో అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం అంచనా వేసింది.

------------------------

**మన్ కీ బాత్**

దేశాన్ని ఏకీకృతం చేయడంలో, దేశ సమగ్రత కాపాడడంలో సర్దార్ వల్లభాయ్ పటేల్ చేసిన కృషి నిరుపమానమైనదని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు. ఆకాశవాణిలో ఈ రోజు ప్రసారమైన మన్ కీ బాత్ 127 సంచిక ద్వారా వివిధ అంశాలపై తన మనోభావాలను ప్రధానమంత్రి ఆవిష్కరించారు. ఈ నెల 31వతేదీన సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి సందర్భంగా నిర్వహించే రన్ ఫర్ యూనిటిలో ప్రజలు పాల్గొనాలని ఆయన పిలుపునిచ్చారు.

**బైట్ ప్రధానమంత్రి సర్దార్ పటేల్**

బంకిం చంద్ర ఛటర్జీ రచించిన వందేమాతర గీతం దేశ  ప్రజలను ఎంతగానో ప్రభావితం చేసిందని, వందేమాతరం గీత ఆవిష్కారమై 150వ సంవత్సరాలు పూర్తవతున్న సందర్భంగా ఆ వేడుకను ఎంతో ఘనంగా నిర్వహించుకోవాలని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు. వచ్చే నెల 7వ తేదీ నుంచి వందేమాతరం 150 సంవత్సరాల వేడుకలు ప్రారంభమవుతాయని, ఈ సందర్భాంగా దేశవ్యాప్తంగా అనేక కార్యక్రమాలు జరుగుతాయని, ప్రజలందరూ వీటిలో భాగస్వామ్యం వహించాలని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఆకాంక్షించారు.

**బైట్ ప్రధానమంత్రి మోదీ ---- వందేమాతరం**

ఇటీవల జీఎస్టీలో చేపట్టిన సంస్కరణల వల్ల దేశవ్యాప్తంగా అన్ని వర్గాల్లో సంతోషం వ్యక్తం అవుతోందని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పేర్కొన్నారు. పండుగల సీజన్లో దేశీయంగా తయారైన వస్తువుల కొనుగోళ్లు గణనీయంగా పెరిగాయని ఆయన వెల్లడించారు. స్వదేశీ భావనను, స్వదేశంలో తయారైన వస్తువులను ప్రతి ఒక్కరూ వినియోగించాలని ప్రధానమంత్రి పిలుపునిచ్చారు. అలాగే వంటనూనె వినియోగాన్ని కనీసం 10% తగ్గించాలని తాను ఇచ్చిన పిలుపునకు దేశ ప్రజలు  సానుకూలంగా విశేషంగా స్పందించారని ఆయన పేర్కొన్నారు.

**బైట్ ప్రధానమంత్రి మోదీ ---- స్వదేశీ వస్తువులు**

బ్రిటిష్ వారి దోపిడీ విధానాలను,నిజాం ప్రజా వ్యతిరేక చర్యలను ధైర్యంగా ఎదుర్కొన్న ఆదివాసి పోరాట యోధుడు కొమరం భీమ్ అని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పేర్కొన్నారు. యువతరానికి కొమరం భీమ్ స్ఫూర్తిదాయకంగా నిలుస్తారని, ఈ నెల 22 న కొమరం భీమ్ జయంతి నిర్వహించిన సందర్భంగా ఆయనకు మోదీ నివాళి  సమర్పించారు.

**బైట్ ప్రధానమంత్రి మోదీ ---- కొమురంభీం**

**DESK**

---------------------

**మన్ కీ బాత్ స్పందన**

**ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రసంగంపై పలువురి స్పందన**

**BYTE**

-------------------------

**అంగన్వాడీ పోస్టులు**

రాష్ట్రంలో త్వరలో 14 వేల అంగన్వాడీ టీచర్లు, హెల్పర్ల పోస్టులను భర్తీ చేయనున్నట్లు మంత్రి ధనసరి అనసూయ సీతక్క తెలిపారు. మహిళా సంక్షేమ శాఖలో గ్రేడ్- 1 సూపర్వైజర్లుగా నియమితులైన వారికి నియామక పత్రాలు అందజేసే కార్యక్రమంలో మంత్రి ఈ ప్రకటన చేశారు. 14 వేల పోస్టుల భర్తీ ద్వారా అంగన్వాడీ కేంద్రాల నిర్వహణ మరింతగా మెరుగుపడుతుందని మంత్రి అన్నారు.

**డెస్క్**

-----------------------

**గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ**

సమాజ సేవలో ప్రతి ఒక్కరూ మమేకం కావడం ద్వారా శాంతి, సుస్థిరతలను సాధించవచ్చని గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ అన్నారు. నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేటలో వనవాసీ కల్యాణ పరిషత్ ఆధ్వర్యంలో ఒకే వేదికపై 111 జంటలకు వివాహ్ వేడుకను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి గవర్నర్ జిష్ణుదేవ్వర్మ, హైకోర్టు జడ్జి జస్టిస్ టి.మాధవిదేవి, వనవాసీ కల్యాణ పరిషత్ ముఖ్య నాయకులు, హాజరయ్యారు.

**PTC నాగర్ కర్నూల్**

----------------------

**ఆధార్ నమోదు**

ఆధార్ సంఖ్య వివరాలను ఆన్లైన్లో నమోదు చేయని ఉద్యోగులకు ఈ నెల వేతనం ఆపేయాలని రాష్ట్ర ఖజానా డైరెక్టరేట్కు ఆర్థికశాఖ ఆదేశాలు జారీ చేసింది. రాష్ట్రంలో పనిచేస్తున్న శాశ్వత, తాత్కాలిక ఉద్యోగులందరి పేర్లు, హోదా, ఆధార్, సెల్ఫోన్ నంబర్ల వివరాలు ఈ నెల 10వ తేదీకల్లా ఆన్లైన్లో నమోదు చేయాలని గత నెలలోనే ఈ శాఖ ఉత్తర్వులిచ్చింది. అయినా పలు శాఖల నుంచి స్పందన లేకపోవడంతో ఇంకా వివరాలు ఇవ్వని వారికి ఈ నెల వేతనాలు ఆపేయాలని తాజాగా ఉత్తర్వులిచ్చింది. రాష్ట్రంలోని

ఉద్యోగుల్లో 5.21 లక్షల మంది శాశ్వత కేటగిరీలో, 4.93 లక్షల మంది తాత్కాలిక కేటగిరీలో పనిచేస్తున్నారు.

డెస్క్

----------------------

**సికింద్రాబాద్ రైల్వే స్టేషన్**

సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ ఆధునికీకరణ పనులు 46 శాతం మేర పూర్తయ్యాయని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి వెల్లడించారు. రైల్వే ప్లాట్ పామ్ బిల్డింగ్ నిర్మాణం పూర్తి అయిందని,సౌత్ మెయిన్ బిల్డింగ్, మల్టీ లెవెల్ కార్ పార్కింగ్,ఫుట్ ఓవర్ బ్రిడ్జి నిర్మాణ పనులు కొనసాగుతున్నాయని ఆయన పేర్కొన్నారు. అమృత్ భారత్ స్కీం కింద 714.73 కోట్ల రూపాయలతో సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ ని కేంద్ర ప్రభుత్వం ఆధునీకరిస్తోంది.

డెస్క్

---------------------

**మావోయిస్టుల లొంగుబాటు**

వచ్చే ఏడాది మార్చికల్లా దేశంలో నక్సలిజాన్ని పూర్తిగా రూపుమాపాలని కేంద్ర హోం శాఖ లక్ష్యంగా నిర్దేశించుకుంది. భద్రత దళాలు చేపట్టిన ఆపరేషన్ లో ఈ సంవత్సరం లో 270 మంది మావోయిస్టులు మరణించారని ఆ శాఖ ప్రకటించింది.

కాగా, చత్తీస్గఢ్ కేష్కల్ డివిజన్లోని కిస్కోడో ఏరియా కమిటీకి చెందిన కార్యదర్శి ముఖేష్ తో సహా 21 మంది మావోయిస్టులు పోలీసుల ముందు ఈ రోజు లొంగిపోయారు. వీరిలో 13 మంది మహిళలు, 8 మంది పురుషులు ఉన్నారు. తమ ఆయుధాలని పోలీసులకు ఈ సందర్భంగా మావోయిస్టులు అప్పగించారు.

డెస్క్

------------------------

**శంషాబాద్ లో మాదకద్రవ్యాలు**

హైదరాబాద్ శంషాబాద్ విమానాశ్రయంలో 4.15 కిలోల మాదకద్రవ్యాలు పట్టుబడినట్లు అధికారులు వెల్లడించారు. బ్యాంకాక్ నుంచి వచ్చిన ప్రయాణికురాల నుంచి డ్రగ్స్ ను స్వాధీనం

చేసుకున్నట్లు పేర్కొన్నారు. దీని విలువ 4.15 కోట్ల రూపాయలు ఉంటుందని డిఆర్ఐ అధికారులు తెలిపారు.

**డెస్క్**

----------------------

**వాతావరణం**

తెలంగాణలో మొంథా తుఫాను ప్రభావం ఉండవచ్చని హైదరాబాద్ వాతావరణ కేంద్రం అంచనా వేసింది ఈ నెల 28న భూపాలపల్లి,ములుగు, భద్రాద్రి- కొత్తగూడెం, మహబూబాబాద్ జిల్లాల్లో అతి భారీ నుంచి అత్యంత భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని, అలాగే కొమరం భీమ్, మంచిర్యాల,పెద్దపల్లి,ఖమ్మం, వరంగల్ జిల్లాలో అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని పేర్కొంది. తుఫాను ప్రభావిత జిల్లాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని,ఎలాంటి ప్రాణ నష్టం జరగకుండా అధికారులు తగిన సహాయ పునరావాస కార్యక్రమాలను ఏర్పాటు చేయాలని అధికారులను రాష్ట్ర ప్రభుత్వం ఆదేశించింది.

**డెస్క్**

-----------------------

**జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక**

జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి విజయం సాధిస్తారని మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ధీమా వ్యక్తం చేశారు. జూబ్లీహిల్స్ నియోజకవర్గం పరిధిలో ఈరోజు ఆయన ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు.బి ఆర్ ఎస్ పరిపాలన వల్ల ప్రజలు గతంలో ఎన్నో ఇబ్బందులు పడ్డారని,అందుకే  రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీకి అధికారాన్ని కట్టబెట్టారని ఆయన అన్నారు.

**డెస్క్**

----------------------